

సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీఎం సహాయనిధి అందజేత

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన సాయిలుకు మంజూరైన రూ.1.10లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ పత్రాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, జిల్లా గణేష్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, శ్రీనివాస్‌చౌదరి, రవి తదితరులు పాల్గొన్నారు.



నాలుగో ఫేజ్‌లో పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

పార్కులో వసతుల కల్పనకు కృషి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ మేరకు నాలుగోఫేజ్ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం పార్కు-2ను ఆయన సందర్శించారు. ప్రహరీ ఎత్తు పెంచడం, నిర్వాహణ వంటి వాటి గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. పచ్చదనంతో పాటు కుటుంబ సమేతంగా పార్కులో కాసేపు గడిపేలా ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామయ్య, పెద్దిరాజు, నాగరాజు, ఆనంద్, రమాదేవి, భారతి, హేమ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు డీఈ శ్యాంకుమార్, ఏడీఈ మాణిక్యాలు, ఏఈ భీమలింగప్పతో కలిసి ఆయన శనివారం బాలాజీనగర్‌లో పర్యటించారు. వంగిన స్తంభాలు, స్తంభాలపై వేలాడుతున్న కేబుల్ వైర్ల తొలగింపును తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. కాలనీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు కాలనీలో దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 31, వంకాయ 23, బెండకాయ 55, పచ్చి మిర్చి 45, బజ్జి మిర్చి 50, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజీ 18, బీన్స్ 55, క్యారెట్ 45, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 40, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 58, ఆలుగడ్డ 23, కీర 16, దోసకాయ 20, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగ కాయలు 20-24, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



బాలాజీనగర్ వివేక్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూ వీసీ టీకేకే రెడ్డి



పీజేఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న రామకృష్ణగౌడ్ తదితరులు



కూకట్‌పల్లి వైజంక్షన్‌లో నివాళులర్పించిన బీజేపీ నేత రాజేశ్వర్‌రావు తదితరులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని మహాత్మా గాంధీ పార్కు, నాలుగోఫేజ్‌లోని ఆయన విగ్రహాలకు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నివాళులర్పించారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్‌నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పూలమాల వేసి నివాళులర్పించారు.

పీజేఆర్‌నగర్ చౌరస్తాలో..

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జి.రవి, సీహెచ్ భాస్కర్, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి వైజంక్షన్‌లో..

కూకట్‌పల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ సిద్ధాంతాలు యువతకు మార్గదర్శకాలు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి వై జంక్షన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మల్లేశ్, నర్సింగరావు, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, శంకర్‌రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హస్మత్‌పేటలో..

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఓల్డ్‌బోయినపల్లిలోని హస్మత్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో 119 డివిజన్ మార్కెట్ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మక్కల నర్సింగరావు, హరినాథ్, సయ్యద్ ఇజాజ్, బలరామ్, లలిత, దుర్గా సంతోషి, పద్మక్క, పద్మలత పాల్గొన్నారు.

బండి రమేశ్ నివాళి..

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. బోయినపల్లిలో దండు యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. హస్మత్‌పేటలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ చైర్మన్ ఆనంద్‌బాబు, డైరెక్టర్లు రాజేందర్, అనలం సోఫి, అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో..

ప్రతీ భారతీయుడికి సమాన అవకాశాలు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటాలు యుగయుగాలు గుర్తుండిపోతాయని ఆల్ ఇండియా సెంట్రల్ యూనివర్సిటీ కన్వీనర్ కానుకంటి బాలకృష్ణ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సామాజిక సమరసత దివస్ ఫ్లెక్సీతో ఏబీవీపీ కూకట్‌పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కన్వీనర్ భరత్, గోపాల్, రాకేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఏఎల్‌లో..

భారతరత్న అంబేద్కర్ అందరివాడని, ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించారని హెచ్ఏఎల్ అఫిసియేటివ్ జీఎం మనీష్‌తివారీ అన్నారు. హిందుస్తాన్ ఏరోనాటికల్ పరిశ్రమలో ఎస్టీ, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో డీజీఎం సూర్యకుమార్, హెచ్ఆర్ చీఫ్ మేనేజర్ ప్రహ్లాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో..

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జేఎన్‌టీయూ ఆచార్యులు, ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. వర్సిటీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వర్సిటీ వీసీ టీకేకే రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశగా ఉంటాయన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ, ఆశయాల సాధనకు పునరంకితం కావాలని అధికారులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, మేనేజ్‌మెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ సింధు, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ క్రాంతి కిరణ్, వివిధ విభాగాల డైరెక్టర్లు, ఆచార్యులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెల్ల శ్రీనివాసరావు తదితరులు



కేపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్

భవన నిర్మాణ కార్మికుడికి అరుదైన శస్త్ర చికిత్స

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిర్మాణంలో ఉన్న భవనం మూడో అంతస్తు నుంచి కిందపడిన భవన నిర్మాణ కార్మికుడి ఊపిరితిత్తులలోకి ఇనుపరాడ్లు గుచ్చుకుపోవడంతో అరుదైన సర్జరీ చేసి ప్రాణాపాయం నుచి తప్పించారు. శస్త్రచికిత్స వివరాలను శనివారం విడుదల చేసిన ప్రకటనలో అమోర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. నవీన్ కుమార్(42) అనే ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తూ కింద పడిపోయాడు. అతడి ఊపిరితిత్తుల్లోకి రెండు ఇనుపరాడ్లు గుచ్చుకుపోయి, స్పృహ కోల్పోయాడు, ఆస్పత్రికి తరలించేలోగా అతని రక్తపోటు కేవలం 50/30 మాత్రమే ఉంది. ఆక్సిజన్ శాచ్యురేషన్ అయితే కనీసం లెక్కలకు కూడా అందనంత తక్కువగా ఉందని వైద్యులు తెలిపారు. అతని గుండె వద్ద ఏర్పడిన గాయంలో నుంచి గుండె, ఊపిరితిత్తులు కూడా కనిపిస్తుండడం, దాదాపు 2-3 లీటర్ల వరకు రక్తం పోవడం, ఊపిరితిత్తులకు-ఛాతీ గోడకు మధ్య రక్తం గడ్డకట్టడం, ఊపిరితిత్తులకు రంధ్రం పడడంతో అతని పరిస్థితి క్లిష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు అతడికి అత్యవసరంగా థొరకాటమీ శస్త్రచికిత్స చేశారు. అతడి ఎడమ ఊపిరితిత్తిలోని శ్వాసకోశం పూర్తిగా ధ్వంసం కావడంతో దాన్ని తొలగించాల్సి వచ్చిందన్నారు. ఒక ఊపిరితిత్తి మాత్రమే పనిచేస్తుండడంతో దాన్ని రక్షించేందుకు వెంటిలేషన్ వ్యూహాలను అమలు చేశామన్నారు. అతడికి ఆక్సిజన్ ఏమాత్రం అందకపోతున్నా మెదడు, ఇతర కీలక అవయవాలు దెబ్బతినకుండా వైద్యబృందం చాలా కష్టపడిందన్నారు. శస్త్రచికిత్సలో డాక్టర్ కల్యాణ్, డాక్టర్ పూజిత, డాక్టర్ సందీప్, డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ జగదీష్ కీలకంగా వ్యవహరించారని ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థో ఆంకాలజీ సర్జన్ డాక్టర్ కిశోర్ బి.రెడ్డి తెలిపారు.



శస్త్రచికిత్స తర్వాత కోలుకున్న భవన నిర్మాణ కార్మికుడు



సాయి ఈశ్వరాచారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రేమ్‌కుమార్

ఆర్థిక సాయం అందజేత

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడి సాయి ఈశ్వరాచారి ప్రాణాలు కోల్పోవడం బాధగా ఉందని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని బీసీ ఉద్యమంలో అసువులు బాసిన ఈశ్వరాచారి మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుబ సభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయపరంగా దక్కాల్సిన రిజర్వేషన్లను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



గంగారం పెద్ద చెరువు వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

చందానగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ హిల్స్ పార్క్ మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డుకు కలుపుతూ నిర్మించనున్న రోడ్డు స్థలాన్ని శనివారం జీహెచ్ఎంసీ అధికారులు శనివారం పరిశీలించారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ మీదుగా అపర్ణకు వెళ్లే రహదారి పొడవునా ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు కాలనీలవాసులు కార్పొరేటర్, ఎమ్మెల్యేకు వివరించి వినతిపత్రాలు అందజేశారు. దీంతో సమస్య పరిష్కారం కోసం రూ.14 కోట్లు మంజూరు చేశారు. గత 9 నెలల నుంచి ఎలాంటి పురోగతి లేకపోవడంతో పలు కాలనీలవాసులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి లాగూర్ డివిజన్ నాయకుడు రఘునాథ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ రహదారి మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా ఈ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

బీజేపీ మహాధర్నాను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వంచన పాలనను నిరసిస్తూ ఇచ్చిన హామీలు అమలు కోసం బీజేపీ ఇందిరాపార్కు వద్ద ఆదివారం చేస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహాధర్నా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు'

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలను అవమానిస్తూ, వారి మనోభావాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ హామీని తుంగలో తొక్కిందన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 25శాతం బదులుగా కేవలం 17శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధిచెబుతారన్నారు.

గందరగోళంగా విలీన ప్రక్రియ

- సరిహద్దులపై స్పష్టత కరువు
- కూకట్‌పల్లి జోన్‌లో సర్కిల్స్‌పై తొలగని సందిగ్ధత
- నేడో, రేపో వచ్చే నోటిఫికేషన్‌తో స్పష్టత వచ్చే అవకాశం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలో శివారు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను విలీనం చేసే ప్రక్రియ గందరగోళంగా తయారైంది. నోటిఫికేషన్‌లో ఒకే జోన్‌కు ఇచ్చిన మున్సిపాలిటీలను తాజాగా వేరే జోన్‌లోని సర్కిల్ అధికారులు ఆధీనంలోకి తీసుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 3న నోటిఫికేషన్ ఇవ్వగా నాలుగో తేదీ నుంచి అమల్లోకి తెచ్చారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లో ఒక కార్పొరేషన్, ఐదు మున్సిపాలిటీలను తీసుకురాగా తాజాగా వాటిలో ఉండేవి ఎన్ని? పోయేవి ఎన్ని? కొత్తగా వచ్చేవి ఎన్ని? అనేది స్పష్టత లేదు. నేడో, రేపో నోటిఫికేషన్ వస్తేగానీ చెప్పలేమని జోనల్ అధికారులు చెబుతున్నారు.

కూకట్‌పల్లి జోన్ కింద కేటాయించినవి..

కూకట్‌పల్లి జోన్‌లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి, బొల్లారం, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సిపాలిటీలను కలిపారు. నాలుగు, ఐదు తేదీల్లో ఆయా కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో రికార్డులు స్వాధీనం చేసుకోవాలని పలు సర్కిళ్ల డీసీలకు ఆదేశాలు ఇచ్చారు. దీనిపై అవగాహన లేని అధికారులు హడావుడిగా ప్రక్రియకు శ్రీకారం చుట్టినా కూకట్‌పల్లి జోన్‌లో ఉన్న బొల్లారం మున్సిపాలిటీని శేరిలింగంపల్లి జోన్ యూసుఫ్‌గూడ సర్కిల్ డీసీకి అప్పగించారు. ఆ మరుసటి రోజే చందానగర్ సర్కిల్ డీసీకి స్వాధీనం చేశారు. వాస్తవంగా ఆ మున్సిపాలిటీ కూకట్‌పల్లి జోన్‌లోని ఏదో ఒక సర్కిల్‌కు ఇవ్వాల్సి ఉండగా తప్పిదం ఎలా జరిగిందో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇక అల్వాల్‌కు మేడ్చల్ మధ్యలో ఉన్న తూంకుంట మున్సిపాలిటీని సికింద్రాబాద్ జోన్‌కు కేటాయించారు. దీన్ని కూకట్‌పల్లి జోన్‌లో కలిపే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక్క కూకట్‌పల్లి జోన్‌లోనే కాకుండా నగరంలో చాలా చోట్ల వేగంగా తీసుకున్న నిర్ణయాల వల్ల తప్పిదాలు జరిగినట్లు బల్దియా ఉన్నతాధికారులు గుర్తించారట. వీటన్నింటికీ ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత ఇవ్వాలని భావిస్తున్నారట. మున్సిపాలిటీల మార్పుచేర్పులతో పాటు కొత్త సర్కిల్స్ ఏర్పాటుపై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కసరత్తు దాదాపు పూర్తిచేశారట. రీ ఆర్గనైజేషన్ కోసం నేడో, రేపో మరోసారి నోటిఫికేషన్ వస్తుందట. ఇందులో మార్పు, చేర్పులతో స్పష్టత వచ్చే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతానికి నిర్వాహణ ఇలా..

కూకట్‌పల్లి జోన్‌లో ఉన్న ఐదు సర్కిళ్లలో మూసాపేట్ సర్కిల్‌కు తప్ప మిగతా నాలుగు సర్కిళ్ల డీసీలకు బాధ్యతలు అప్పగించారు. కూకట్‌పల్లి-నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్ సర్కిల్-కొంపల్లి, గుండ్లపోచంపల్లి, గాజులరామారం సర్కిల్-దుండిగల్, అల్వాల్ సర్కిల్-మేడ్చల్, శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్‌కు బొల్లారం మున్సిపాలిటీల నిర్వాహణ బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రక్రియ అంతా 4, 5 తేదీల్లోనే పూర్తయింది. ఆయా కార్పొరేషన్, మున్సిపాలిటీల ద్వారా వచ్చే నగదు లావాదేవీలు అన్నీ జీహెచ్ఎంసీకి జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఆఘమేఘాల మీద ఆయా సర్కిళ్ల రికార్డ్సును స్వాధీనం చేసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా వెంటనే చర్యలు ప్రారంభించారట.



జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం

సర్కిల్స్ ఏర్పాటుపై కసరత్తు..

జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్‌లో ఉన్న కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిల్స్ ఉండగా.. కొత్తగా చేరిన నిజాంపేట్ కార్పొరేషన్‌తో పాటు ఐదు మున్సిపాలిటీలను సర్కిల్స్‌గా ఏర్పాటు చేస్తారా? ఇప్పటికే జోన్‌లో ఉన్న ఒక్కో జీహెచ్ఎంసీ వార్డును రెండుగా విభజనకు శ్రీకారం చుట్టిన మేరకు పాత ఐదు సర్కిల్స్‌ను కూడా పెంచుతారా అన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే గ్రేటర్‌లో 30 సర్కిల్స్ ఉండగా.. తాజాగా వచ్చి చేరిన 27 కలిపి కొత్తగా 57 సర్కిల్ నంబర్ల ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని జోనల్‌కు చెందిన ఓ అధికారి తెలిపారు.



సీఎం సహాయనిధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీఎం సహాయనిధి అందజేత

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన సాయిలుకు మంజూరైన రూ.1.10లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ పత్రాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, జిల్లా గణేష్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, శ్రీనివాస్‌చౌదరి, రవి పాల్గొన్నారు.



గంగారం పెద్ద చెరువు వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన

చందానగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణ హిల్స్ పార్క్ మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డుకు కలుపుతూ నిర్మించనున్న రోడ్డు స్థలాన్ని శనివారం జీహెచ్ఎంసీ అధికారులు శనివారం పరిశీలించారు. పీజేఆర్ ఎన్‌క్లేవ్ మీదుగా అపర్ణకు వెళ్లే రహదారి పొడువునా ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలు కాలనీలవాసులు కార్పొరేటర్, ఎమ్మెల్యేకు వివరించి వినతిపత్రాలు అందజేశారు. దీంతో సమస్య పరిష్కారం కోసం రూ.14 కోట్లు మంజూరు చేశారు. గత 9 నెలల నుంచి ఎలాంటి పురోగతి లేకపోవడంతో పలు కాలనీలవాసులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి ఠాగూర్ డివిజన్ నాయకుడు రఘునాథ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ రహదారి మియాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. జాతీయ రహదారికి ప్రత్యామ్నాయంగా ఈ రోడ్డును నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు

జనసేన నాయకుల నిరసన

చందానగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై తెలంగాణ మంత్రులు చేస్తున్న వ్యాఖ్యలపై ఆ పార్టీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా శనివారం చందానగర్‌లో జనసేన శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ డాక్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో అక్రమ పార్కింగ్

గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణ పార్కింగ్ అడ్డాగా మారింది. ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో పరిస్థితి ఈ విధంగా మారిందని రోగులు మండిపడుతున్నారు. ఆరోగ్య కేంద్రానికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తులు రాత్రి పూట పార్కింగ్ చేస్తూ ఉదయం కూడా తీయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఆరోగ్య కేంద్రానికి నైట్‌వాచ్‌మెన్ లేకపోవడం, గేటు పనిచేయకపోవడంతో పరిసరాల్లో ఉండే కొంతమంది వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని.. దీంతో తాము, రోగులు ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది తెలిపారు. పలుమార్లు హెచ్చరించినా వారు పట్టించుకోవడం లేదన్నారు.



ఆరోగ్య కేంద్రంలో పార్క్ చేసిన వాహనాలు

నేడు బీహెచ్ఈఎల్‌లో పద్మశాలీ సమ్మేళనం

భెల్‌కాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని ఇంటర్నేషనల్ క్లబ్‌లో పద్మశాలీ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంఘం చీఫ్ పాట్రన్ సోమదాస్, అధ్యక్షుడు రమేష్ తెలిపారు. శనివారం భెల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీహెచ్ఈఎల్ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ, సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా ఏటా నిర్వహించే సమ్మేళన వేడుక ఆదివారం జరుగుతుందన్నారు. సమావేశంలో వివాహ పరిచయ వేదిక, సాంస్కృతిక కార్యక్రమాలు, నూతన కార్యవర్గం ఎన్నిక ఉంటాయన్నారు. అసోసియేషన్ సభ్యులు, పద్మశాలీ కుటుంబీకులు పాల్గొనాలని కోరారు.

శివసేనారెడ్డిని కలిసిన స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ

గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషోర్‌గోపీనాథ్ శనివారం స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు ఏర్పాటు అవుతున్న క్రీడా విశ్వవిద్యాలయం ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కిషోర్‌గోపీనాథ్‌ను సన్మానిస్తున్న శివసేనారెడ్డి

బీజేపీ మహాధర్నాను విజయవంతం చేయాలి

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావంచన పాలనను నిరసిస్తూ ఇచ్చిన హామీలు అమలు కోసం బీజేపీ ఇందిరాపార్కు వద్ద ఆదివారం చేస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ కోరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహాధర్నా కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్



కొండాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ హమీద్‌పటేల్



నడిగడ్డ తండాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంసీపీఐ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

చందానగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి రాజీవ్ గృహకల్పలో స్థానిక నాయకురాలు శ్రీకళ ఆధ్వర్యంలో శనివారం అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం రాగం మాట్లాడుతూ.. అంబేడ్కర్ గొప్ప మేధావి అని, దేశంలోని ప్రజలందరూ హక్కులను అనుభవించేలా రాజ్యాంగం రాశారన్నారు. అంబేడ్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కుమారి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో..

జనసేన పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జ్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం చందానగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహనికి పలువురు నాయకులతో కలిసి ఆయన నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేడ్కర్ చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు.

భెల్ ఉద్యోగుల నివాళి..

భెల్‌కాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దళితుల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన సేవలు చిరస్థాయిగా మిగిలిపోతాయని భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భెల్ చెక్‌పోస్ట్ వద్ద ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్, భెల్ యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సభ నిర్వహించారు. అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, అసోసియేషన్‌ల సభ్యులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు, కార్మికులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ సింధు ఆధ్వర్యంలో..

అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు శ్రమించిన అభ్యుదయ వాది భారతరత్న డాక్టర్ అంబేడ్కర్ అని భారతీనగర్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అన్నారు.అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్థాయిగా మిగిలిపోతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలు, మతాల వారికి సమాన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

దళితుల అభ్యున్నతికి బాబా సాహెబ్ అంబేడ్కర్ చేసిన సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతాయని పటాన్‌చెరు నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు పి.శ్రీశైలం పేర్కొన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంజీవ, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్‌నగర్ చౌరస్తాలో..

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్ నగర్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో జి.రవి, సీహెచ్ భాస్కర్, గడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసున్న భెల్ ఈడీ శ్రీనివాసరావు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

నడిగడ్డ తండాలో..

మియాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ నడిగడ్డ తండా లో అంబేడ్కర్ విగ్రహానికి ఎంసీపీఐ(యు) డివిజన్ కమిటీ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు వి.తుకారాం నాయక్, పల్లె మురళి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



పీజేఆర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న రామకృష్ణగౌడ్ తదితరులు



నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు తదితరులు



నివాళులర్పిస్తున్న హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ తదితరులు

కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నేతాజీనగర్, మంజీర డైమండ్‌హైట్స్ తదితర ప్రాంతాల్లో ఇంజనీరింగ్, మెట్రోవాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్ల పనులను పూర్తిచేయాలని కార్పొరేటర్‌ను ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేతాజీనగర్‌లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులు టీఆర్ రావు, రాకేష్, అర్జున్, శేఖర్, శ్రీశైలం, వర్క్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి నేతాజీనగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

'కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు'

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలను అవమానిస్తూ, వారి మనోభావాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 25 శాతానికి బదులుగా కేవలం 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ధిచెబుతారన్నారు.

రోడ్డు ఆక్రమణల తొలగింపు

గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్ల ఆక్రమణలు తొలగించారు. కొండాపూర్ బెటాలియన్ అధికారుల ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి-హఫీజ్‌పేట, బెటాలియన్ వరకురోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వ్యాపారులను హెచ్చరించినా మార్పు రాకపోవడంతో బెటాలియన్ అధికారులు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం పోలీస్ బందోబస్తు మధ్య జీహెచ్ఎంసీ అధికారులు రోడ్ల ఆక్రమణలు తొలగించారు.



ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యమివ్వాలి

గచ్చిబౌలి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సేంద్రియ గ్రామీణ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని మసీద్‌బండలో ఆర్గానిక్ స్టోర్‌ను కొండాపూర్ కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని, ఆర్గానిక్ వస్తువులను మరింత ప్రచారం చేయాలని కోరారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే విధంగా సేంద్రీయ వ్యవసాయం చేసే రైతుల వద్ద కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మురళి, సంతోష్‌రెడ్డి, స్థానికులు పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు గుర్తింపు..





తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ 63 రైజింగ్ డే సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులు అశోక్ కుమార్, జి.శ్రీను లను అభినందించి ప్రశంసాపత్రం అందజేస్తున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

- హైదరాబాద్ సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి)

పార్కులో వసతుల కల్పనకు కృషి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పార్కుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ మేరకు నాలుగోఫేజ్ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం పార్కు-2ను ఆయన సందర్శించారు. ప్రహరీ ఎత్తు పెంచడం, నిర్వాహణ వంటి వాటి గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. పచ్చదనంతో పాటు కుటుంబ సమేతంగా పార్కులో కాసేపు గడిపేలా ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, రామయ్య, పెద్దిరాజు, నాగరాజు, ఆనంద్, రమాదేవి, భారతి, హేమ తదితరులు పాల్గొన్నారు.



నాలుగో ఫేజ్‌లో పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సమస్యలను పరిష్కరిస్తాం

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని టీజీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు డీఈ శ్యాంకుమార్, ఏడీఈ మాణిక్యాలు, ఏఈ భీమలింగప్పతో కలిసి ఆయన శనివారం బాలాజీనగర్‌లో పర్యటించారు. వంగిన స్తంభాలు, స్తంభాలపై వేలాడుతున్న కేబుల్ వైర్ల తొలగింపును తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. కాలనీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు కాలనీలో దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మితిమీరుతున్న పోకిరీల ఆగడాలు

తాగి న్యూసెన్స్ చేస్తున్న మద్యం ప్రియులు

అక్కడక్కడా గంజాయి బ్యాచ్‌ల గొడవలు

పట్టించుకోని పోలీసులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజ్‌పేయినగర్, పద్మానగర్ ఫేజ్-2, ప్రసూననగర్, సంజీవయ్యనగర్, ఎన్టీఆర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పోకిరీలు, మద్యం ప్రియుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. రోడ్లపై మద్యం తాగడం, అటుగా నడుచుకుంటూ వెళ్లే మహిళలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం పరిపాటిగా మారింది. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీల్లో రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు రోడ్లపై మందు తాగుతున్నారని స్థానికులు చెప్తున్నారు. వాజ్‌పేయినగర్‌లోని గోపయ్య గల్లీ ప్రారంభంలో అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకంపై మద్యం పెట్టుకుని బహిరంగంగా తాగుతున్నారని, ఎవరైనా అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. వాజ్‌పేయినగర్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వైర్లను పోకిరీలు కత్తిరించి జల్సాలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇటీవల ఆయా ప్రాంతాల్లో పోకిరీలు, మద్యం ప్రియులు గంజాయి బ్యాచ్‌ల సంఖ్య పెరిగిపోతున్నదని, పోలీసులు గస్తీ నిర్వహించక పోవడం వల్లే ఇలా జరుగుతున్నదని, గస్తీని పెంచి సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



వాజ్‌పేయినగర్‌లో పోకిరీలు, మద్యం ప్రియులు తిష్టవేసే ప్రధాన రోడ్డు ఇదే



వాజ్‌పేయినగర్‌లోని శిలాఫలకంపై బీరు బాటిళ్లు పెట్టుకుని తాగుతున్న మద్యం ప్రియులు



పద్మానగర్ శ్మశాన వాటిక రోడ్డులో గుమిగూడిన పోకిరీలు

కొన్ని ఘటనలు:

- ఈయేడాది ఆగస్టు చివరి వారంలో వాజ్‌పేయినగర్ మొదటి వీధిలో రాత్రి 9 గంటలకు రోడ్డుపై మద్యం తాగుతుండగా స్థానికులు వద్దన్నందుకు ఘర్షణకు దిగారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారిని తీసుకెళ్లి కొద్దిసేపు పీఎస్‌లో కూర్చోబెట్టి వదిలేసినట్లు తెలిసింది.
- సంజీవయ్యనగర్‌లోని ఓ కిరాణా దుకాణం అరుగుపై నిత్యం రాత్రి 11 గంటలకు కొందరు మద్యం తాగుతున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే, మందు తాగుతున్న వ్యక్తులు తమ గురించి ఎవరు పోలీసులకు చెప్పారో వారి అంతు చూస్తామని 20 నిమిషాల పాటు పెద్దగా అరుస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేసినట్లు సమాచారం.



ప్రసూననగర్‌లో రాత్రి ఒంటిగంటకు తెరిచి ఉన్న కిరాణా షాపు

- పద్మానగర్ ఫేజ్-2 రింగురోడ్డు సమీపంలోని శ్మశాన వాటిక రోడ్డులో వాహనాలపైనే మందు గ్లాసులు, బీరు బాటిళ్లను పెట్టుకుని సేవిస్తారని, కొందరు అల్లరి మూకలు గంజాయి కూడా సేవించి గొడవలు చేస్తుంటారని స్థానికులు చెప్తున్నారు.
- రాఘవేంద్రకాలనీ ఫేజ్-2(పాత మానస సరోవర్ అపార్ట్‌మెంట్స్) ఖాళీ స్థలంలోనూ మద్యం ప్రియుల ఆగడాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయి.
- వాజ్‌పేయినగర్ 3వ రోడ్డులోని వాటర్ ట్యాంక్ సమీపంలోకి రెండు రోజుల క్రితం మధ్యాహ్నం సమయంలో ఓ ఆటో డ్రైవర్ బుకింగ్ రావడంతో వచ్చి చిరునామా అడిగితే అక్కడే ఉన్న పది మంది పోకిరీల గుంపు కావాలనే అతడితో గొడకు దిగినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా వాటర్ ట్యాంక్ వద్ద నుంచి కొట్టుకుంటూ మొదటి రోడ్డు వరకు లాక్కొచ్చారని, మరోసారి ఇటువైపు వస్తే నీ అంతు చూస్తామని హెచ్చరించడంతో అతను ఏడుస్తూ వెళ్లిపోయాడని స్థానికులు చెప్పారు.
- జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రసూననగర్ ప్రధాన రోడ్డులో కూరగాయల దుకాణం పక్కన గల కిరాణా దుకాణాన్ని అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచడం వల్ల సిగరెట్లు, గుట్కాలు తదితరాల కోసం యువతీ, యువకులు వస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. వారు రోడ్డుపైన మద్యం తాగుతూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



పోస్టర్ విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

'సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి'

షాపూర్‌నగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): మెదక్‌లో ఈనెల 7వ తేదీ నుంచి జరగబోయే సీఐటీయూ 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఆయన జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్యతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదివారం నుంచి 9వ తారీకు వరకు మెదక్ పట్టణంలో ఐదవ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. మొదటి రోజు మధ్యాహ్నం జరిగే బహిరంగ సభలో సీఐటీయూ కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల నాయకులు మధు, కనకయ్య, యాదవరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న కిషోర్‌రెడ్డి

పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

- బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగునూరి కిషోర్‌రెడ్డి

గాజులరామారం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి అన్నారు. గాజులరామారం గ్రామంలోని బీకేఆర్ ఫౌండేషన్, మమత ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి మందులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కిషోర్ రెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో గంట శివారెడ్డి, రవికుమార్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



కొలన్ హన్మంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కొలన్ హన్మంత్‌రెడ్డి

గాజులరామారం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ సుభాష్‌చంద్రబోస్‌నగర్ - బీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మంత్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, తెల్ల రేషన్ కార్డుదారుడికి సన్న బియ్యం ఇస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మహ్మద్ హనీఫ్, నవీన్‌గౌడ్, కృష్ణగౌడ్, ప్రభుగౌడ్, ప్రశాంత్, విష్ణువర్ధన్, అలీబేగం, ప్రభావతి, నాగమణి, అరుణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పార్కులో సదుపాయాల కల్పనకు కృషి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ మేరకు నాలుగోఫేజ్ వాసుల విజ్ఞప్తి మేరకు శనివారం పార్కు-2ను ఆయన సందర్శించారు. ప్రహరీ ఎత్తు పెంచడం, నిర్వాహణ వంటి వాటి గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. పచ్చదనంతో పాటు కుటుంబ సమేతంగా పార్కులో కాసేపు గడిపేలా ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, రామయ్య, పెద్దిరాజు, నాగరాజు, ఆనంద్, రమాదేవి, భారతి, హేమ తదితరులు పాల్గొన్నారు.

బాచుపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి: సీపీఐ

నిజాంపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : దాదాపు 2.5 లక్షల మంది నివసిస్తున్న బాచుపల్లి మండలంలో గ్రంథాలయం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల సీపీఐ నాయకులు అన్నారు. ప్రజలకు అనుగుణంగా నూతనంగా గ్రంథాలయం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు బాచుపల్లి మండల తహసీల్దార్ వాణిరెడ్డిని కోరారు. ఈ మేరకు సీపీఐ కార్యదర్శి పాల బిందెల ఆధ్వర్యంలో ఆశి యాదయ్య, దస్తగిరి శనివారం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి గ్రంథాలయ భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.

పొంచి ఉన్న విద్యుత్ ముప్పు



జీడిమెట్ల డివిజన్ పరిధి పైప్‌లైన్ రోడ్డులో విద్యుత్ స్తంభానికి చెట్టు తీగలు అల్లుకుపోయి ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

-పేట్‌బషీరాబాద్, (ఆంధ్రజ్యోతి)



నిజాంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సీపీఐ నాయకులు శ్రీనివాస్, యాదయ్య, దస్తగిరి



ప్రగతినగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న రామచంద్రనాయక్ తదితరులు



గండిమైసమ్మ చౌరస్తాలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఇందారపు ఎల్లయ్య తదితరులు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాంపేట, దుండిగల్, కొంపల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో దళిత సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసమానతలు లేని సమాజం కోసం నిత్యం పరితపించిన మహానేత, భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ కలలు సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. ప్రగతినగర్‌లో జరిగిన కార్యక్రమంలో నిజాంపేట సర్కిల్ ఐక్య వేదిక చైర్మన్ నగేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామచందర్‌నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



కొంపల్లి సర్కిల్ పరిధిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, నాయకులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దశరథ్ తదితరులు



మెట్కాన్‌గూడలో నివాళులర్పిస్తున్న బుచ్చిరెడ్డి తదితరులు



భగత్‌సింగ్‌నగర్‌లో అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం: ఎస్ఈ

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు డీఈ శ్యాంకుమార్, ఏడీఈ మాణిక్యాలు, ఏఈ భీమలింగప్పతో కలిసి ఆయన శనివారం బాలాజీనగర్‌లో పర్యటించారు. వంగిన స్తంభాలు, స్తంభాలపై వేలాడుతున్న కేబుల్ వైర్ల తొలగింపును తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. కాలనీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు కాలనీలో దీర్ఘకాలింగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధ్వంసమైన మ్యాన్‌హోల్ పక్కన ఏర్పడ్డ గుంతలో హెచ్చరికగా పెట్టిన పాత కుర్చీ



సంజీవయ్యనగర్ రోడ్డులో ధ్వంసమైన మ్యాన్‌హోల్

ధ్వంసమైన మ్యాన్‌హోళ్లు.. ప్రమాదాల బారిన ప్రజలు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అంతర్గత రోడ్ల మధ్యలో ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. భారీ వాహనాలు మ్యాన్‌హోళ్లపై నుంచి వెళ్లడం వల్ల అవి శిథిలమవుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. ప్రధానంగా పద్మానగర్ ఫేజ్-2 తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఓ మ్యాన్‌హోల్ ధ్వంసమై భారీ గుంత ఏర్పడింది. అందులో పాదచారులు, వాహనదారులు పడిపోకుండా ఉండేందుకు స్థానికులు ఒక పాత కుర్చీని హెచ్చరిక బోర్డుగా ఏర్పాటు చేశారు. అదే విధంగా సంజీవయ్యగర్ పోచమ్మ గుడి సమీపంలోని మ్యాన్‌హోల్ కూడా ధ్వంసమైంది. వాహనదారులు అక్కడి వరకు వేగంగా వచ్చి గుంతను చూడగానే సడన్ బ్రేక్ వేస్తూ కింద పడిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.



అయ్యప్ప స్వాములతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో కఠినమైనదని, ఆ మాల ధరించిన స్వాములు ఎంతో దీక్షతో అయ్యపడి పూజ నిర్వహిస్తారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని గజానన అపార్టుమెంట్స్‌లో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవానికి ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్‌తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. స్వాముల శరణు ఘోషతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. అయ్యప్ప స్వాములు వినోద్, కమలాకర్, స్థానిక నాయకులు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, సంగీతారెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడి సాయి ఈశ్వర్ చారి ప్రాణాలు కోల్పోవడం బాధగా ఉందని జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని బీసీ ఉద్యమంలో అసువులు బాసిన ఈశ్వర్ చారి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయపరంగా దక్కాల్సిన రిజర్వేషన్లను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

పేదల వైద్యానికి సీఎం సహాయ నిధి ఆసరా

హైదర్‌నగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ కాలనీకి చెందిన సాయిలుకు మంజూరైన రూ.1.10లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదల వైద్యానికి ఆసరాగా నిలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, జిల్లా గణేష్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, శ్రీనివాస్‌చౌదరి, రవి తదితరులు పాల్గొన్నారు.

'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్'కు ఎంఎల్‌ఆర్ఐటీ ఎంపిక

దుండిగల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యా మంతిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫినాలే-2 కు ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాల ఎంపికైంది. ఈ నెల 8,9 తేదీల్లో దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాలలో దేశంలో ఉన్న విద్యార్థి బృందాలు తాము చేసే పరిశ్రమ మార్గదర్శకాలు, ఆవిష్కరణలను ప్రదర్శించనున్నాయి.



స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు ఎంపికైన ఎంఎల్‌ఆర్ఐటీ

సార్లూ.. డివైడర్ దిమ్మెలను తొలగించండి

గాజులరామారం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు మధ్యలో డివైడర్ దిమ్మెలను పడవేసి నెలలు గడుస్తున్నా.. వాటిని తీయడం మర్చిపోయారు. గాజులరామారం నుంచి ఆదర్శ్‌నగర్ వెళ్లే రోడ్డు మధ్యలో సిమెంట్ డివైడర్ దిమ్మెలు వాహనదారులకు అడ్డుగా ఉన్నాయి. వీటిని తీయించాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధి కారులు స్పందించి దిమ్మెలను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

